క్లుప్తంగా

నేడు భోగి వేడుకలు

రామగిరి(నల్లగొండ) : సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం భోగి వేడుకలు నిర్వహించనున్నారు. పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ నివాసంలో వేడుకలు నిర్వహించనున్నారు.

మెల్విన్ జోన్స్ జయంతి

రామగిరి (నల్లగొండ) : లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని లయన్స్ క్లబ్ సభ్యులను సన్మానించారు. క్లబ్ గవర్నర్ తీగల మోహన్‌రావు, మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ ముద్దుల విద్యాసాగర్‌రెడ్డి, జగిని భీమయ్య, గోలి అమరేందర్‌రెడ్డి, నేతి రఘుపతి, యానాల మోహన్‌రెడ్డి, డాక్టర్ కాపా మురళీకృష్ణ, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి మృతికి సంతాపం

నల్లగొండ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో దేవరకొండ మండలం పెంచికల్‌దిన్నె మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు వన్య మృతి చెందడంతో శుక్రవారం ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తరాల జగదీశ్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ , హెల్త్ కార్డులు లేక మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఇబ్బందులుపడుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు.

ఏఐటీయూసీ డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : ఏఐటీయూసీ నూతన సంవత్సర డైరీని శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పాణెం వెంకట్రావ్, జిల్లా కోశాధికారి డి.వెంకన్న, వెంకటేశ్వర్లు, విశ్వనాథుల లెనిన్, ఎస్‌కె మదార్, టి.వెంకన్న, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

మర్రిగూడ : గ్రామాల్లో చిన్నారులు గాలి పటాలను ఎగురవేసేటప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని విద్యుత్ ఏఈ డి.రాజేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు లేని ప్రదేశాల్లో, బిల్డింగ్‌లు ఎక్కకుండా ఖాళీ ప్రదేశాల్లో గాలిపటాలను ఎగురవేసేలా జాగ్రత్తలు వహించాలన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాంపల్లి : మండలంలోని చిట్టంపహాడ్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ పల్లేటి పూలమ్మ తల్లి మృతి చెందడంతో ఆ గ్రామ సర్పంచ్ చందు యాదవ్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయనవెంట చిన్న రాములు, వెంకటయ్య, రమేష్, వార్డు మెంబర్లు ఉన్నారు.

పాత నేరస్తులకు కౌన్సిలింగ్

మర్రిగూడ : సమాజంలో ప్రతిఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్‌ఐ సైదాబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని పాత నేరస్తులకు పోలీస్‌స్టేషన్‌లో ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. గతంలో దొంగతనాలు, గొడవల్లో కేసులు నమోదైనవారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది యాదయ్య, శ్రీనివాస్, సైదులు, యాదగిరి ఉన్నారు.

ఎక్సైజ్ శాఖ మంత్రికి వినతి


మంత్రితో గౌడ సంఘం నాయకులు

మునుగోడు : రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఐదు ఎకరాల్లో ఈత వనాలను ప్రభుత్వం పెంచాలని కోరుతూ మునుగోడు నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను నార్కట్‌పల్లిలో కలిసి విన్నవించారు. కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు నాగరాజుగౌడ్, మండల అధ్యక్షుడు అనంత శ్రీనివాస్‌గౌడ్, బొడ్డు రవి, కృష్ణ, సైదులు ఉన్నారు.

గంధం ఉత్సవాల్లో పాల్గొన్న పిల్లి రామరాజుయాదవ్

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని హజ్రత్ సయ్యద్‌షావలి సాహెబ్ దర్గా షరీఫ్ ఉర్సు గంధం ఉత్సవాల్లో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజు యాదవ్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. మాజీ కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ, అబీద్ అలీ, మోయినుద్దీన్, జియావుద్దీన్, కట్టెల శివకుమార్, అబీబ్ హైమద్, మత గురువులు పాల్గొన్నారు.

అలరించిన ముగ్గులు, కబడ్డీ పోటీలు


నల్లగొండ : పద్మావతి కాలనీలో మహిళలు వేసిన ముగ్గు


నల్లగొండ టూటౌన్ : కబడ్డీ ఆడుతున్న ఆటో డ్రైవర్లు


నకిరేకల్ : ముగ్గులను పరిశీలిస్తున్న పట్టణ పద్మశాలీ సంఘం నాయకులు


నల్లగొండ టౌన్ : విజేతలకు బహుమతులు అందజేస్తున్న సీపీఎం నాయకులు


నకిరేకల్ : బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్


నకిరేకల్ : పన్నాలగూడెంలో..


నల్లగొండ టౌన్ : ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

నల్లగొండ : పట్టణంలోని పద్మావతి కాలనీలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. 33 మంది మహిళలు, యువతులు, బాలికలు పోటీల్లో పాల్గొన్నారు. వార్డు కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలకు ప్రముఖ కవి, రచయిత వేణు సంకోజు, ఏచూరి శైలజ, చింతల అమరావతి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. మొదటి బహుమతి రూ. 5వేల విలువైన పట్టు చీర, రెండో బహుమతి రూ.3వేల విలువైన చీర అందజేశారు. నూల శివప్రసాద్ డిప్యూటీ తహసీల్దార్ నూల శంకర్, డాక్టర్ గణేశ్ పాల్గొన్నారు.

సంఘటిత శక్తిని పెంచడానికే ముగ్గుల పోటీలు

నల్లగొండ టౌన్ : మహిళల్లో సంఘటిత శక్తిని పెంచడానికే ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ అన్నారు. శుక్రవారం 42వ వార్డులోని ఆర్టీసీ కాలనీలో సీపీఎం ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన మహిళలకు గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి పద్మ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చినపాక మంజుల, బూతం అరుణకుమారి, నన్నూరు వెంకటరమణారెడ్డి, అనంతుల శంకరయ్య, అద్దంకి నరసింహ, ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, మాటూరి సునిత, నరేందర్, మమత, శివాని, సహస్ర పాల్గొన్నారు.

బాలికల కళాశాలలో..

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆడపిల్లలను రక్షించాలని వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మునవర్ అమీనా, శిల్పా, నుస్రత్, విజయలక్ష్మి, లీలాదేవి, స్వామి, దేవమని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అనిత, రాణి, గోవర్ధన్, కిరణ్, కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆయేషా, మాజుద్దీన్, రామలింగయ్య, పెంటయ్య లింగస్వామి, రేణుక, సాహితీ, విద్యార్థినులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : సంక్రాంతి సందర్భంగా బండారు వెంకటసుబ్బయ్య వెంకటమ్మ ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బండారు చందన్, చాణుక్య ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలోని ఆటో డ్రైవర్లకు స్థానిక విపాస్య స్కూల్ ఆవరణలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మొదటి బహుమతి డేంజర్ బాయ్స్ క్లాక్ టవర్ సెంటర్ ఆటో యూనియన్ టీం, రెండో బహుమతి నార్కట్‌పల్లి ఆటో యూనియన్ గెలుచుకున్నాయి. బీజేపీ నాయకుడు బండారు ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్ బొజ్జ నాగరాజు , కంకణాల నాగిరెడ్డి, దాసరి సాయి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : పట్టణంలో పద్మశాలి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 75 మంది మహిళలు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి మూడుదుడ్ల రాధ, ద్వితీయ బహుమతి మిర్యాల రూప, తృతీయ బహుమతి ముశం లక్ష్మీ, ప్రత్యేక బహుమతులను పెండెం సంతోష, దుస్స ప్రశాంతి, పెండెం జానకమ్మలకు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ గోలి వెంకటరమణ, పోడుగు భవ్య శ్రీ,దివ్య సునీత, వింధ్యశ్రీలు వ్యవహరించారు. సంఘం అధ్యక్షుడు పొట్టబత్తుల పార్థసారథి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ పోడుగు రమేష్, దుస్స సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

షిరిడీసాయి మందిరంలో..

మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయి మందిరం ఆవరణలో సంక్రాంతి సందర్భంగా శుక్రవారం షిరిడీ సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ బహుమతులు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ కాసం లింగయ్య, ప్రధాన కార్యదర్శి బొల్లం సత్తయ్య, రాములు, లోకసాని అనిత, వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా సునీత, సుమలత వ్యవహరించారు.

ఐద్వా, రైతు మహిళా విభాగం ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లోని పన్నాలగూడెంలో ఐద్వా, రైతు మహిళా విభాగం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల బహుమతులు అందజేశారు. నాగమణి, ఇందిర, శశికళ, సీపీఎం పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

చిట్యాల : పట్టణంలోని సంతోష్‌నగర్, ముత్యాలమ్మ గూడెం, బొడ్రాయి బజార్ సెంటర్లలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం ఐద్వా, డీవైఎఫ్‌ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, మైదాకు(మోహంది) పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ తెలిపారు. చిట్యాలలో శుక్రవారం ముగ్గుల పోటీల ప్రచార కరపత్రాలను ఆమె విడుదల చేసి మాట్లాడారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, ప్రోత్సాహక బహుమతులను అందిస్తామని పేర్కొన్నారు. కందుల అనిత, మేడి సుగుణమ్మ, దుర్గా, స్వరాజ్యం, లలిత, అండాలు పాల్గొన్నారు.

మర్రిగూడ : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని శివన్నగూడ జెడ్పీహెచ్‌ఎస్‌లో సామాజిక కార్యకర్త రాపోలు యాదగిరి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు సర్పంచ్ చిట్యాల సబితాయాదగిరిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ ఆడపడుచులు పోటీల్లో పాల్గొనాలని కోరారు.

ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా వెంకటయ్య


నార్కట్‌పల్లి : ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామ పంచాయతీ కారోబార్, బిల్ కలెక్టర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న కొండ వెంకటయ్యను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఆర్‌కే నాయకుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డెబోయిన వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ కారోబార్, బిల్ కలెక్టర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన గంధమళ్ల అశోక్, రావుల వెంకన్న, రాంమూర్తి, బొల్లెపల్లి బాలరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.

సభను జయప్రదం చేయండి

శాలిగౌరారం : ఈ నెల 18న ఖమ్మంలో జరుగనున్న బీఆర్‌ఎస్ పార్టీ జాతీయ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు.

వాలీబాల్ కిట్ పంపిణీ


నల్లగొండ రూరల్ : గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దండెంపల్లి గ్రామానికి చెందిన యువతకు వాలీబాల్ సామగ్రిని ఆయన అందజేసి మాట్లాడారు. అల్లి శ్రీశైలం, సంతోష్, ఆర్య, పవన్, వంశి, సాయి తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ను విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ

చండూరు : ఈ నెల 18న ప్రారంభంకానున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కంటి వెలుగు కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకట మణికరణ్, వైద్యాధికారి రాజు, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, తోకల వెంకన్న, కొన్‌రెడ్డి యాదయ్య, గుంటి వెంకటేశం, టీఎంసీ సరిత, ఆర్‌ఐ అరుణకుమారి, అరవింద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పాడి రైతులకు బోనస్


బోనస్ అందజేస్తున్న పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ గడ్డం సూర్యప్రకాష్‌రెడ్డి

చిట్యాల : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెలిమినేడు గ్రామ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం చైర్మన్ గడ్డం సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. వెలిమినేడు గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆయన పాడి రైతులకు బోనస్‌లను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్రూరి శ్రీ శైలం, సంఘం డైరెక్టర్లు, రైతులు తదితరులుల పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

నకిరేకల్ : భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సారథ్యంలో రాబోయే ఎన్నికల్లో నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని టీపీసీసీ నేత దైద రవీందర్ అన్నారు. నకిరేకల్‌లో శుక్రవారం ఆయన విలేకరుల తో మాట్లాడారు. నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లో చేర్చుకున్న మాత్రాన కాంగ్రెస్ బలహీనపడలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ సునామి ముందు బీఆర్‌ఎస్ కొట్టుకపోక తప్పదన్నారు. కార్యకర్తలు కాంగ్రెస్ విజయంకోసం సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు


నకిరేకల్ : చందుపట్ల రామాలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఎదుర్కోలు మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఆలయంలోని అండాళ్ సన్నిధిలో ఉదయం గోదామాతకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చకిలం వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ శనివారం ఉదయం శతఘటాభిషేకం సాయంత్రం శ్రీ గోదా రంగమన్నారు స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.

చందుపట్ల గ్రామంలో..

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో గల రామాలయంలో ధన్మర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం స్థానిక మహిళలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం శ్రీ గోదారంగనాయక స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ పూజరి ముడుంబ రఘుకుమార్, చైర్మన్ కిషన్‌రావు తెలిపారు.

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన


స్వామివారి కల్యాణం నిర్వహించే స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : మండలంలోని చెర్వుగట్టు శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సలు ఈ నెల 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి వార్షిక కల్యాణం నిర్వహించే ప్రాంతాన్ని శుక్రవారం డీఎస్పీ నర్సింహారెడ్డితో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. కల్యాణ మండపానికి ఇరువైపులా పనులను ఏడాదైనా పూర్తిచేయలేకపోడంతో కంట్రాక్టర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండ ఉండే ప్రాంతాన్ని ఏర్పాటు చేసుకుని స్వామివారి కల్యాణం నిర్వహించాలని ఆలయ అధికారులకు సూచించారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేయాలని సూచించారు. జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాల్లో బ్రహ్మోత్సవాలపై ప్రచారం చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, సర్పంచ్ మల్గ బాలకృష్ణ, సీఐ శివరాంరెడ్డి, తహసీల్దార్ మురళీధర్, కార్యనిర్వహణ అధికారి నవీన్‌కుమార్, ఎస్‌ఐ రామకృష్ణ, సూపరింటెండెంట్ తిరుపతిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి, శంకర్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజయ్య, వెంటయ్య, వంశీ ఉన్నారు.

నిధులు మంజూరు చేయండి

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయడానికి నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డిని సర్పంచ్ మల్గ బాలకృష్ణ కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామంలో శానిటేషన్ పనులు, లింక్ రోడ్లకు ఇరువైపులా చెట్లు తొలగించడానికి గ్రామ పంచాయతీలో నిధులు లేవని తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంది


శాలిగౌరారం : క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

శాలిగౌరారం : క్రీడలతో శారీరక ధారుడ్యంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిరుమలరాయునిగూడెంలో యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. తిరుమలరాయునిగూడెం, శాలిగౌరారం సర్పంచ్‌లు గౌర వీరయ్య, బట్ట హరిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు, ఉప సర్పంచ్ పదాల లింగమ్మ, పదాల సత్తయ్య, వెంకన్న, రమేశ్, రాజు, భిక్షం, నాగరాజు, జగన్, నరేశ్, సతీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : క్రీడలు యువతలో ఐక్యతను పెంపొందిస్తాయని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. వెలిమినేడు గ్రామంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి క్రీడా పోటీలను శుక్రవారం వారు ప్రారంభించి మాట్లాడారు. అర్రూరి శ్రీను, నెల్లికంటి నర్సింహ, మామిడి రాములు, గడ్డం సత్తిరెడ్డి, అర్రూరి శంభయ్య, దేశబోయిన లింగస్వామి, అర్రూరి నర్సింహ, పంది నరేష్, గోలి సాయి, పవన్ పాల్గొన్నారు.

కొండూరులో..

మర్రిగూడ : మండలంలోని కొండూరు గ్రామంలో క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను సర్పంచ్ కుంభం నర్సమ్మమాధవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. పాలకుర్ల జంగయ్య, కొడాల అల్వాల్‌రెడ్డి, వల్లపు సైదులు, కొండల్, జంగయ్య, యాదయ్య, ఈద కృష్ణ, చెరుకు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు మరమ్మతులు చేయిస్తాం


కమ్యూనిటీ హాల్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రమణాచారి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని కమ్యూనిటీ హాల్‌కు మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని మున్సిపల్ కమిషనర్ కె.వీ. రమణాచారి అన్నారు. హరిత శుక్రవారంలో భాగంగా నల్లగొండ పట్టణంలోని 19వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్‌కు ప్రహరీ, తలుపులు, కిటికీలు, కలరింగ్, లైటింగ్, నీటి వసతి కల్పిస్తామని తెలిపారు. సంజయ్‌నగర్ కాలనీలోని గ్రంథాలయం స్థలంలో ట్రీ పార్కు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాలనీలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. స్థానిక కౌన్సిలర్ గోగుల రాములమ్మ, కో ఆప్షన్ సభ్యుడు కొండూరు సత్యనారాయణ, ఈఈ రాములు, డీఈలు అశోక్‌కుమార్, బి.వెంకన్న, ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ రవీందర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి. శ్రీనివాస్, మాలె శరణ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు పారితోషికం ఇవ్వాలి


నల్లగొండ టౌన్ : డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : కంటి వెలుగు కార్యక్రమంలో భాగస్వాములు కానున్న ఆశ వర్కర్లకు పారితోషికం నిర్ణయించి అమలుచేయాలని కోరుతూ ఆశ వర్కర్ల యూనియన్ ప్రతినిధులు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నిమళ్ల కొండల్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్ల మెడికల్ ఆఫీసర్లకు కూడా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో చినపాక లక్ష్మీనారాయణ, దండెంపల్లి సత్తయ్య, పోలె సత్యనారాయణ, ఏఎన్ఎంలు నళిని, సువార్త, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

మర్రిగూడ : ఈ నెల 18నుంచి ప్రారంభంకానున్న కంటి వెలుగు కార్యక్రమంలో విధులు నిర్వహించే ఆశ కార్యకర్తలకు పారితోషికం అందించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య శుక్రవారం మండల కేంద్రంలో వైద్యురాలు స్పందనకు వినతిపత్రం అందజేశారు. వంద రోజుల కార్యక్రమంలో ఆశ వర్కర్లకు వేతనాలు నిర్ణయించకుండా పనులు చేయాలని చెప్పడం బాధాకరమన్నారు.

నాంపల్లిలో..

నాంపల్లి : కంటి వెలుగు కార్యక్రమంలో ఆశ వర్కర్లకు పారితోషికం ఇవ్వాలని కోరుతూ ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి శుక్రవారం స్థానిక ఆస్పత్రిలో స్టాఫ్ నర్సుకు వినతి పత్రం అందజేశారు. ఆశ వర్కర్ల యూనియన్ మండల కార్యదర్శి మెగావత్ సునీత, కొరె లలిత, ఎదుళ్ల సునిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డుగా విస్తరించాలని దీక్ష


దీక్ష చేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ రూరల్ : నల్లగొండ-నర్సింగ్‌భట్ల రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించాలని డిమాండ్ చేస్తు శుక్రవారం మండలంలోని దోనకల్ స్టేజీ వద్ద బీజేపీ నాయకులు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వాహనాల రద్దీ ఉండడంతో ప్రజలు ప్రమాదాలబారిన పడుతున్నారని తెలిపారు. నెల రోజుల్లోనే నలుగురు మృతి చెందారని, పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. 500 ఇసుక ట్రాక్టర్లు, చండూర్ వరకు వెళ్లే అనేక ఇతర వాహనాల రద్దీ కారణంగా ఇరుకు రోడ్డుతో ప్రమాదాలు జరిగినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సీఎం దత్తత తీసుకున్న నల్లగొండలో రోడ్లు సక్రమంగా లేక వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో రోడ్లను అభివృద్ధి చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, గోలి మధుసూదన్‌రెడ్డి, రుక్మాగౌడ్, కొత్తపల్లి వెంకట్, చామకూరి మహేష్‌గౌడ్, భాస్కర్, ఏడుకొండల్, సైదులు, అనిల్, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి


అవగాహన కల్పిస్తున్న ఏఓ పురుషోత్తం

కేతేపల్లి : యాసంగిలో సాగు చేసిన వరి పంటలో రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టి తెగుళ్ల బారినుంచి కాపాడుకోవాలని కేతేపల్లి మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం అన్నారు. శుక్రవారం మండలంలోని భీమారం గ్రామంలో వరి పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల్లో భాస్వరం ఎరువు నిల్వలు పెరిగి ప్రస్తుతం మొక్కకు ఉపయోగపడని స్థితిలో ఉన్నాయన్నారు. నేలలోని భాస్వరాన్ని కరిగించి మొక్కలకు ఉపయోగపడే విధంగా ఫోసఫోరాస్ సోలుబలిసింగ్ బ్యాక్టీరియా(పీఎస్‌బీ) విధానాన్ని రైతులు పాటించాలని సూచించారు.కార్యక్రమంలో ఏఈఓ ఉమేష్, రైతులు వెంకటయ్య, రత్నం, ఏసు, జానయ్య పాల్గొన్నారు.